గండుచీమ- తాబేలు

కొన్ని చెట్లు, పొదలు ఉన్న చోట, ఒక గండుచీమ చిన్న పుట్టను పెట్టి అందులో పిల్లలతో హాయిగా ఉండసాగింది. గండుచీమ ఎప్పుడూ కొన్ని రోజులకు సరిపడా ఆహారాన్ని దాచి పెడుతుంది. అయితే ఒకసారి రెండు వారాల పాటు వర్షం కురుస్తూనే ఉంది. దాచిన ఆహారం అయిపోయింది. తిండి కోసం పిల్లలు అల్లాడిపోతారని గండు చీమ తెగ బాధపడింది.

వర్షం కాస్త తెరిపిచ్చింది, కానీ చుట్టూ నీళ్లు పారుతున్నాయి. గండుచీమ పిల్లలకు ధైర్యం చెప్పి నీళ్ల ప్రవాహంలో కొట్టుకొస్తున్న ఒక ఆకుపై దూకింది. పల్లం వైపు ఆకు కొట్టుకు పోయింది. ఒక చోట ఎత్తుగా ఉన్న చోటున ఆకు ఆగింది. గండు చీమ వెంటనే పక్కనే ఉన్న గట్టు మీదకి దూకింది. గట్టు మీద దొరికిన ఆహారం నోట కరుచుకుని మళ్లీ ఆకు కోసం నిలబడింది. అప్పుడు ఆ నీళ్లల్లో ఓ తాబేలు రావడం చూసింది.

'తాబేలు బావా! నాకోసాయం చేయవా!' అంది గండుచీమ. 'ఓ చేస్తాను ఎంటో చెప్పు' అంది తాబేలు. 'నేను పుట్ట నుంచి రావడం అయితే వచ్చాను కానీ ఈ ఆహారం తీసుకుని ఎలా వెళ్లాలో అర్థం కావడం లేదు' నువ్వు కొంచెం సాయం చెయ్యి. నేను నీ మీదకి ఎక్కి కూర్చొంటాను. నన్ను పుట్ట దగ్గరకి చేర్చు' అంది. 'సరే అలాగే చేరుస్తాను. అయితే ఒక్కసారి తీసుకెళ్లిన ఆహారం నీ పిల్లలకు ఎలా సరిపోతుంది? కాబట్టి నీతో పాటు నేను కూడా ముందుకి, వెనక్కి వస్తాను. అయితే వచ్చేటప్పుడు నువ్వు ఎలాగోలా ఇక్కడికి వచ్చేయ్. ఆహారం వెతుక్కునే లోపు నిదానంగా నేను వస్తాను. నిన్ను పుట్ట దగ్గరికి చేరుస్తాను. సరేనా' అంది. తాబేలు మాటలకు గండుచీమ ఎంతో సంతోషించింది.

నీటి ప్రవాహంలో కొట్టుకొచ్చే ఆకులపై తేలుతూ గండుచీమ, వెనుక నిదానంగా తాబేలు ఆహారం ఉన్న ప్రాంతానికి చేరుకోవడం, తిరిగి పుట్ట దగ్గరకు చేర్చడం చేశాయి. సమృద్ధిగా ఆహారం సేకరించిన తరువాత, గండుచీమ, పిల్లలు, తాబేలుకు కృతజ్ఞతలు చెప్పాయి.

– యు.విజయశేఖర రెడ్డి, హైదరాబాద్.

తేడాలు గుర్తించండి

పిల్లలూ! ఈ చిత్రంలో ఏడు తేడాలు ఉన్నాయి. అవి ఏంటో గుర్తించండి.



నేను గీసిన బొమ్మ

– ఎం.చరణ్, 7వ తరగతి, ఎస్.కె.వి. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రాజమహేంద్రవరం.

JEEVANA జీవన the family

ఆదిమ భాషలకు అక్షరాలు సృష్టించారు!

'చదువు.. మనిషిని ఉన్నతీకరించాలి. అప్పుడే సమాజంలో కులం పేరుతో, జాతి పేరుతో జరుగుతున్న వివక్ష మాయమవుతుంది. ఇప్పుడు మనం మోడరన్ ఆటవిక సమాజంలో ఉన్నాం. ఇక్కడ ఏళ్లకు ఏళ్లుగా వివక్ష రాజ్య మేలుతోంది. ఎన్నాళ్లీ పరిస్థితి? ఆ పరిస్థితి మారాలన్నదే నా ఆకాంక్ష. నేను నడిచిన ఈ దారి ఇంతకు ముందు నాలాంటి ఎందరో నడిచినదే. ఈ దారంతా వివక్షతో నిండి పోయింది. ఇప్పుడు నేను సాధించిన ఈ విజయం నాకు సంతోషంగానూ, బాధ గానూ ఉంది' అంటున్నారు రాజమహేంద్ర వరం నన్నయ్య యూనివర్శిటీ ఉపసంచాల కులు (వి.సి) ఎస్.ప్రసన్న శ్రీ. ఆమె మాటల్లో ఇంత ఆవేదన పలకడం వెనుక బలమైన కారణం ఉంది. ఆమె గిరిజన మహిళ. 'మీకు చదువెందుకు దండగ' అన్న సమాజం, తల ఎత్తి చూసేంత ఉన్నత స్థాయికి రావడం వెనుక ఆమె చేసిన కృషి వెలకట్టలేనిది. ఆదిమ భాషలకు లిపిని రూపొందించి, ఆమె ఎన్నో పురస్కారాలు అందుకున్నారు.

ప్రసన్న శ్రీ అమ్మమ్మ గారి ఊరు గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలంలోని సీతానగరం. తండ్రి ఊరు స్టువర్టుపురం. తాత వీరేశం పంతులు స్టువర్టుపురం స్కూల్లో హెడ్‌మాస్టారు. ప్రసాదరావు, వసుంధర దంపతుల ముగ్గురు బిడ్డల్లో ప్రసన్న తొలి సంతానం. ప్రసాదరావు రైల్వేలో వైద్యాధికారిగా పనిచేసేవారు. ఉద్యోగరీత్యా ఆయన 15 ఏళ్లకే సొంత ఊరు వదిలిపెట్టారు. చిన్నప్పటి నుండి చదువులో చురుకుగా ఉండే ప్రసన్న మేడమ్ ప్రాథమిక విద్య బీహార్, కలకత్తా, మహారాష్ట్ర వంటి వివిధ రాష్ట్రాల్లో సాగింది. విజయవాడ పూర్ణానంద పేట రైల్వే స్కూల్లో ఉన్నతవిద్య అభ్యసించారు. ఆ తరువాత చిట్టినగర్ కేబీఎన్ కాలేజీలో ఇంటర్ చదివారు. మాంటిస్సోరీ కాలేజీలో డిగ్రీ పూర్తవ్వడంతోనే తెలంగాణలో బ్యాంకు ఉద్యోగం వచ్చింది. కానీ తల్లి వసుంధర ప్రోత్సాహంతో మరింత ఉజ్వల భవిష్యత్తు కోసం ఆంధ్రా యూనివర్శిటీలో ఎంఎ ఇంగ్లీష్ లిటరేచర్ పూర్తిచేశారు.

తరువాత తిరుపతి శ్రీ పద్మావతి మహిళా యూనివర్శిటీలో 'ఉమెన్ ఇన్ ద నావెల్స్ ఆఫ్ శశిదేశ్‌పాండే'పై పిహెచ్‌డి పూర్తిచేశారు. 1987లో అదే యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమితులయ్యారు. ప్రస్తుతం విశాఖ ఆంధ్రా యూనివర్శిటీ ప్రొఫెసర్ బాధ్యతల్లో ఉన్నారు. తాజా నియామకాల్లో వీసీ పదవికి అర్హత సాధించి రాజమండ్రికి చేరుకున్నారు. ప్రొఫెసర్‌గా 38 ఏళ్లుగా ప్రసన్నశ్రీ సాగించిన ప్రస్థానం చరిత్రలో ఆమె పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా చేసింది.

'చదువు మనిషికి ఒక ఆభరణంలా ఉండాల'ంటారు ప్రసన్న శ్రీ. తనని తాను గుర్తించేలా చదువుకోవాలి. విద్య అర్హత కోసమే కాదు, ఆత్మవిశ్వాసం పెంచేదిగా ఉండాలి. మనిషిని మనిషిగా చూడాలి. చదువుకోవడం తమ ఆలోచనల్లో కూడా రాని సమాజాలు చాలా ఉన్నాయి. ఎక్కడో కొండల్లో, కోనల్లో, అడవుల్లో ఉండే సమూహాలు అవి. అనాదిగా వస్తున్న సంస్కృతిని కాపాడుకుంటూ, సాంప్రదాయాలని గౌరవిస్తూ అక్కడ ఎంతో ఉన్నతంగా జీవిస్తారు. కానీ వారు ఈ బాహ్య ప్రపంచంలోకి వచ్చినప్పుడు ఇక్కడ వారికి సముచిత స్థానం దొరకదు. అసలు వాళ్లని మనుషులుగానే చూడరు. మనిషి రూపంలో ఉన్న జంతువులుగా వాళ్లని లెక్కేస్తారు. వాళ్లు చెప్పేది ఇక్కడి వాళ్లకి అర్థం కాదు. వీళ్లు చెప్పేది వాళ్లకి తెలియదు. తమ గోడు వెళ్లబోసుకుంటున్నా ఆ భావాన్ని అర్థం చేసుకునే భాష లేకపోవడమే దీనికంతటికీ కారణం. అందుకే వాళ్ల భాషని సజీవంగా ఉంచాలనుకున్నాను. ఇది పెద్ద సాహసంతో కూడుకున్న పని. ఎంతో కష్టతరమైన ప్రయాణం. ఈ దారిలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాను. అయినా వెనుకడుగు వేయలేదు' అంటున్న ప్రసన్న బగత, గదబ, కొలామి, కోయ, పోర్జ, జాతపు, కోలం, కొండదొర వంటి 19 గిరిజన భాషలకు లిపిని రూపొందించారు.

1957 తరువాత ఆంధ్రప్రదేశ్‌లో యూనివర్శిటీ వీసీగా ఎంపికైన తొలి గిరిజన మహిళ ప్రసన్న శ్రీ. ఫిబ్రవరి 20 గురువారం బాధ్యతలు స్వీకరించిన ఆమె, తనని కలిసేందుకు వస్తున్న వారికి ఒక విన్నపం చేశారు. 'బహుమతులు, లంచాలు ఇచ్చే వాళ్లెవరూ ఇక్కడికి రావద్దు. తీసుకునేవాళ్లు ఇక్కడ ఉండొద్దు. నేనున్నంతవరకు ఆ విధానం కొనసాగుతుంది' అన్నారు.

బోధన నా పాషన్..

'బోధనా వృత్తి నా అభిరుచి. కష్టంగా కాదు, ఇష్టంగా దీన్ని స్వీకరించాను. అమ్మగా ఇంటినే బాగు చేయగలను. టీచర్‌నైతే సమాజాన్ని చైతన్యం చేయగలను. ఆ గురుతర బాధ్యత టీచర్లకే ఉంటుంది. తల్లి తొలి గురువు అయితే టీచర్ సమాజాన్ని పరిచయం చేస్తారు. మంచి, చెడులను విశదపరుస్తారు. పాఠ్యగ్రంథాలతో పాటు జీవితపాఠాలు నేర్పిస్తారు. నేను నా విద్యార్థులకు క్లాసు రూం పాఠాలతో పాటు వివక్షకి వ్యతిరేకంగా సమానత్వ పాఠాలను బోధించాను.

చదువే ఆస్తి అన్నాను

'మనకు తాతలు సంపాదించిన ఆస్తులు లేవు. చదువే మనకు ఆస్తి' అని పిల్లలకు చెప్పేదాన్ని. ఉద్యోగరీత్యా ఆయన తీరిక లేకుండా గడుపుతుంటే పిల్లలను చదివించడం నా బాధ్యతగా తీసుకున్నాను. ప్రసన్నకి ఎలిమెంటరీ చదువంతా నేనే నేర్పాను. కొత్త విషయాలు నేర్చుకోవడం, పరిశోధించడం తనకి చాలా ఇష్టం. గిరిజన భాషలకి లిపి తయారుచేసేటప్పుడు ఎంతో కష్టపడింది. 'ఎందుకమ్మా అంత కష్టం?' అంటే 'అదే నాకు ఇష్టమమ్మా' అని చెప్పేది. మొదట్లో వాళ్ల నుంచి వ్యతిరేకత ఎదురైంది. నిదానంగా వారు ప్రసన్నని అర్థం చేసుకున్నారు. అప్పుడు తను చాలా సంతోషపడింది. వీసీగా బాధ్యతలు తీసుకున్నదని తెలిసి చాలా సంతోషపడ్డాను. నా బిడ్డ ఈ స్థాయికి వస్తుందని ముందే ఊహించాను. నా నమ్మకం వమ్ము కాలేదు' అంటున్నారు ప్రసన్న తల్లి వసుంధర. ప్రస్తుతం ఆమె తన స్వగ్రామం సీతానగరంలోనే ఉంటున్నారు.

చదువు అజ్ఞానాన్ని పారద్రోలి, విజ్ఞానదారులను ఏర్పరుస్తుంది. షెడ్యూల్ కులాలు, తెగలు, గిరిజనులు, ఆదివాసీలు అందరికీ విద్య అందాలి. వారు విజ్ఞానవంతులై బతుకులు బాగు చేసుకోవాలి. అందుకే నేను వాళ్ల భాషని బతికించాను. ఆ భాషని విశ్వ వ్యాపితం చేయడం నా తరువాతి తరం వాళ్లు చేయాల్సిన పని. అది జరిగినప్పుడే నా కృషికి తగిన గుర్తింపు' అంటున్నారు ప్రసన్నశ్రీ.

– జ్యోతిర్మయి

మార్గనిర్దేశకులు గురువులు

విజయవాడలో తన విద్యాభ్యాసం, విద్య నేర్పిన గురువుల గురించి ప్రసన్న శ్రీ ఇప్పటికీ మర్చిపోలేదు. 'కేబీఎన్ కాలేజీలో చదివేటప్పుడు స్టేట్ బెస్ట్ ఉమెన్ స్పీకర్ అవార్డు తీసుకున్నాను. మాంటిస్సోరి కాలేజీలో స్టూడెంట్ యూనియన్ సెక్రటరీగా ఉన్నప్పుడు మాట్లాడడం నేర్చుకున్నాను. కోటేశ్వరమ్మ గారు, సుదర్శన మేడమ్, దేవకీ దేవి నాకు మెంటార్లు. రైల్వే స్కూల్ ప్రిన్సిపల్ సుచరిత మేడమ్, టీచర్లు సాంబమూర్తి మాస్టారు, గోపాలకృష్ణ మాస్టారు నాకు ఇప్పటికీ బాగా గుర్తు. అక్షరాలు నేర్పించిన ఆనందిబాయి మేడమ్‌ని ఎప్పటికీ మర్చిపోను. ఇంటర్‌లో ఫిజిక్స్ మాస్టారు కృష్ణమూర్తి, విజెఎంఆర్, సోమయాజులు నా భవిష్యత్తుని తీర్చిదిద్దినవారిలో ఉన్నారు' అని చెప్పారు.

అవార్డులు, ప్రశంసలు

ప్రసన్న శ్రీ రూపొందించిన లిపులకు గూగుల్ కూడా ప్రత్యేక స్థానమిచ్చింది. అంతరిస్తున్న భాషల అట్లాస్‌ని రూపొందించిన భారతీయురాలిగా 2024లో అమెరికా వర్మెంటాలోని ఎన్‌డేంజడ్ ఆల్ఫాబెట్ అనే సంస్థ ప్రకటించిన అవార్డు ప్రసన్న మేడమ్‌కి దక్కింది. దీన్ని సాధించిన ఏకైక భారతీయ మహిళ ఆమె. ఓడిఎ ప్రాజెక్టు యుకెలోని మాంచెస్టర్ యూనివర్శిటీ, ప్రిన్స్‌టన్‌లో ఉన్న అడ్వాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ సెమిటిక్ అండ్ ఆఫ్రో ఏషియాటిక్ స్టడీస్, అలాగే ఆస్ట్రేలియా, జపాన్, యుథోపియా, ఆఫ్ఘనిస్తాన్ నుండి కూడా అవార్డులు, ప్రశంసా పత్రాలు వచ్చాయి. 2022లో భారత ప్రభుత్వం ఆమెని 'నారీశక్తి' అవార్డుతో గౌరవించింది. ఆమె రచించిన 143 పరిశోధనా వ్యాసాలు ప్రచురితమయ్యాయి. 56 పిహెచ్‌డీలు, ఎంఫిల్‌లకు మార్గనిర్దేశం చేశారు. 32 పుస్తకాలు రచించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఎ.పి. ఫోన్: 0891-2537792. ఇ-మెయిల్: ubin0817295@unionbankofindia.bank

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 6(2)/8(6) క్రింద అమ్మకం గురించి (30 రోజుల నోటీసు) తెలియచేస్తూ ఋణగ్రహీతకు నోటీసు

టు:
(1). శ్రీ నారా విశ్వనాథ్ (లేటు) యొక్క చట్టబద్ధమైన వారసులు, #10-1-8/43, ఫ్లాట్ నెం. 802, ఎం.వి.వి. రాయల్ ప్యాలెస్, వాల్తేరు అప్‌ల్యాండ్స్, విశాఖపట్నం-530003. (లేదా) శ్రీ నారా విశ్వనాథ్ (లేటు) యొక్క చట్టబద్ధమైన వారసులు: బి-513, ఆరెంజ్ కంట్రీ, రోడ్డు నెం. 2, ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామగూడ, ఎస్ఆర్ పెట్రోల్ పంప్ దగ్గర, హైదరాబాద్- 500032. (లేదా) శ్రీ నారా విశ్వనాథ్ (లేటు) యొక్క చట్టబద్ధమైన వారసులు: 14/193/1, ఆర్.టి.సి. కాంప్లెక్, రామకృష్ణా థియేటర్ ప్రక్కన, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533103. **(2). శ్రీమతి నారా ఉషశ్రీ,** డోర్ నెం. 15-9-4/16, 17, ఫ్లాట్ నెం. 401 & 402, సీ స్కేప్ అపార్ట్‌మెంట్, 4వ అంతస్తు, కృష్ణా నగర్, విశాఖపట్నం-530002. (లేదా) శ్రీమతి నారా ఉషశ్రీ, శ్రీ నారా విశ్వనాథ్ (లేటు), బి-513, ఆరెంజ్ కంట్రీ, రోడ్డు నెం. 2, ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామగూడ, ఎస్ఆర్ పెట్రోల్ పంప్ దగ్గర, హైదరాబాద్- 500032 (లేదా) శ్రీమతి నారా ఉషశ్రీ, 14/193/1, ఆర్.టి.సి. కాంప్లెక్, రామకృష్ణా థియేటర్ ప్రక్కన, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533103.
డియర్ సార్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలిసిన బకాయి వసూలు కొరకు ఋణగ్రహీతలు/హామీదారులు/ శ్రీ నారా విశ్వనాథ్ (లేటు) యొక్క చట్టబద్ధమైన వారసులుకి చెందిన ఆస్తులు అమ్మకం.
బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తములను నోటీసులో తెలిపిన నిర్ణీతకాలంలోగా చెల్లించవలసినదిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం-530001** సెక్యూర్డ్ క్రెడిటార్ వారు మీకు డిమాండ్ నోటీసు తేది **31.12.2021**న జారీచేసినారు. అయినప్పటికీ మీరు సదరు నోటీసులో సూచించిన నిర్ణీత కాలంలోగా బకాయి మొత్తము చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8వ రూలుతో కూడిన సదరు చట్టం 13(4) సెక్షన్ క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి గారు ఆస్తిని తేది **29-04-2022, 12-09-2023, 29-11-2023 & 16-04-2024**న స్వాధీన పరుచుకున్నారు. సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీన పరుచుకున్న తరువాత కూడా మీరు బ్యాంకు యొక్క బకాయి మొత్తము చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజులు తరువాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా ఆన్‌లైన్ పద్ధతిలో దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించవలసిన అవసరం ఉంటుంది. ఇ-వేలం తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం నిర్వహించు సర్వీస్ ప్రొవైడర్ వివరములు మీకు విడిగా తెలియజేయబడతాయి. కాబట్టి, అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా మీరు బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తముతో పాటు దానిపై తదుపరి వడ్డీ, బ్యాంకు వారికి సంభవించిన ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలు చెల్లించినచో, ఆస్తి అమ్మకంపైన తదుపరి చర్యలు చేపట్టబడవు మరియు సదరు చట్టం 13(8) సెక్షన్ పరిధిలో మీ తనఖా ఆస్తులను మీరు విడిపించుకోవచ్చును.

షెడ్యూలు ఆస్తి వివరములు
విశాఖపట్నం-2, కృష్ణానగర్ ఏరియా, మహారాణిపేట మెయిన్ రోడ్డు దగ్గర, బ్లాక్ నెం.5, ఫ్లాట్ నెం. 8 భాగం మరియు 9 భాగం, డోర్ నెం. 15-9-4/16,17, సీ స్కేప్ అపార్ట్‌మెంట్, 4వ అంతస్తులోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెంలు. 401 & 402.
తేదీ: 15-02-2025, స్థలం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

JM FINANCIAL
జెఎమ్ ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఐడెంటిఫై నంబర్ : U67190MH2007PLC74287
నమోదిత కార్యాలయం : 7వ అంతస్తు, సినెర్జీ, అప్ప సాహెబ్ మరాఠ్ మార్గ్, ప్రభాదేవి, ముంబై-400025
వెబ్‌సైట్ : www.jmfinancialarc.com
సంప్రదించాల్సిన వ్యక్తి : 1) దుర్గ విజయప్రసాద్ వనచర్ల-9493330003, 2) రోహన్ సావంత్-9833143013 3. సింధూజ పిల్లై-022-6224 1676

ఇ-వేలం అమ్మకపు ప్రకటన - తాజా అమ్మకం

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002తో ("SARFAESI యాక్ట్")లోని సెక్షన్ 5 (1) (బి) ప్రకారం పిరామల్ క్యాపిటల్ అండ్‌హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు రుణం యొక్క పూలింగ్‌ను కేటాయిస్తూ దీనితో పాటుగా (దిగువ పేర్కొన్న రుణాలతోకలిపి) సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ను సృష్టించిన అన్ని రకాల హక్కులు, టైటిల్ మరియు ఇంటరెస్ట్‌తో పాటుగా కలుపుకొని JMFARC(JM) వారితో 29 మార్చి, 2023 తేదీన ("ది అసైన్‌మెంట్ అగ్రీమెంట్")ఒప్పందం కుదుర్చుకున్నారు (ఇకమీదట వీరిని అసైనీగా పేర్కొనాలి) JMFARC-అరణ్య-ట్రస్ట్ వారు ట్రస్టీ సామర్థ్యంలో కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పిసిహెచ్‌ఎఫ్‌ఎల్ వారు అధీకృతులు సర్వీస్ ప్రొవైడర్/కలెక్షన్ ఏజెంట్‌గా వ్యవహరిస్తూ అసైన్‌మెంట్/సర్వీస్ అగ్రీమెంట్ రూపంలో సదుపాయాలను కల్పిస్తూ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.
దిగువ పేర్కొన్న విధంగా సెక్యూర్డ్ ఆస్తిని అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్న తర్వాత ఇందుమూలంగా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి SARFAESI చట్టం, 2002 ప్రకారం రుణగ్రహీత(లు) నుండి బకాయియున్న మొత్తాన్ని తిరిగిరాబట్టేందుకు వీలుగా దిగువ పేర్కొన్న సంతకందారు ద్వారా సీల్డ్ కొనుగోలుకు సంబంధించి ఆఫర్లను ఆహ్వానిస్తున్నారు, దిగువ పేర్కొన్న విధంగా, స్వాధీనం చేసుకున్న సదరు ఆస్తిని "ఎక్కడ ఎలా ఉందో అలాగే" & "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఎలా ఉందో అలాగే" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించనున్నారు.

లోన్ కోడ్/శాఖ/రుణ గ్రహీత(లు)/ సహ రుణగ్రహీత (లు)/ హామీదారు (లు)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	ఆస్తి చిరునామా - ఫైనల్	రిజర్వు ధర	ధరావత్తు (ఇఎండి) (ఆర్‌పిలో 10%)	బకాయి మొత్తం (19.02.2025)
లోన్ కోడ్ నెం. 06600002621, రాజమండ్రి (బ్రాంచ్), రాజేష్ ఈగల (రుణగ్రహీత), వాసవి దేవి ఈగల (సహ-రుణగ్రహీత1)	తేది:14-06-2021, రూ.30,36,638/- (రూపాయలు ముప్పైలక్షల ముప్పైఆరువేల ఆరువందల ముప్పై ఎనిమిది మాత్రమే)	ఆర్ఎస్ నెం.40/1, ఆమోదిత లేఔట్ ఎల్.పి.నెం.52/2018/ఆర్, ఎస్ఎస్ వెంచర్స్ ఫేజ్-5, తిమ్మపువరం గ్రామం, విఐఆర్ఆర్‌డి ట్రస్ట్ హాస్పిటల్ దగ్గర, ద్వారకా తిరుమల మండలం, ద్వారకాతిరుమల, పశ్చిమ గోదావరి,ఆంధ్రప్రదేశ్-534426లోని ప్లాట్ నెం.01, విస్తీర్ణం 425 చ.గ.ల విస్తీర్ణపు ఆస్తి మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం:2, దక్షిణం: ఇతరుల స్థలం, తూర్పు: రోడ్డు: పడమర: ఆలయ భూమి.	రూ. 27,70,000/- (రూపాయలు ఇరవైఏడు లక్షల డెబ్బైవేలు మాత్రమే)	రూ. 2,77,000/- (రూపాయలు రెండులక్షల డెబ్బైఏడువేలు మాత్రమే)	రూ.54,44,548/- (రూపాయలు యాభైనాలుగు లక్షల నలభై నాలుగు వేల ఐదువందల నలభై ఎనిమిది మాత్రమే)
లోన్ కోడ్ నెం. 06600002463, రాజమండ్రి (బ్రాంచ్), లలిత చొల్లంగి (రుణగ్రహీత), వెంకటరమణ మూర్తి చొల్లంగి (సహ-రుణగ్రహీత 1)	తేది : 22-11-2021, రూ. 37,96,295/- (రూపాయలు ముప్పైఏడు లక్షల తొంబైఆరువేల రెండువందల తొంబైఐదు మాత్రమే)	తూర్పు గోదావరి సబ్-రిజిస్ట్రార్, రాజమండ్రి మునిసిపల్ కార్పొరేషన్ (ప్రాంతం, వార్డ్ 10, శ్రీరామ్‌నగర్, పాత డి.నెం.16-3-3/2, సైట్ యొక్క దక్షిణ మరియు ఉత్తర భాగాలలో 325 చ.గ.లస్థలం 219.47 చ.గ.లు రెండు ఐటం కలిగియున్న ఒపెన్ ప్లాట్ మొత్తం. **సరిహద్దులు:** పోర్షన్ 1: దక్షిణ దిశ: తూర్పు: వై.నాగలక్ష్మి ఆస్తి, డోర్ నెం.16-3-4, దక్షిణం:రోడ్డు-9-59, పడమర: టెటలి పద్మావతి ఆస్తి, ఉత్తరం: ఈ పత్రంలోని 2వ భాగం. మొత్తం ఏరియా: 25.83 చ.గ.లు ఇది 21.60 చ.మీ.లకు సమానం. భాగం2: ఉత్తర దిశ: తూర్పు: వై.నాగలక్ష్మి ఆస్తి, డోర్ నెం.16-3-4, దక్షిణం: పోర్షన్1లో భాగం, రసబత్తుల అచ్చంబ మరియు టెటలిపద్మావతి ఆస్తిలో భాగం, పడమర: బి.టి.రామ్ భవన్ (ఏ.పి.పిమిల్స్ యూనియన్ ఆఫీస్), ఉత్తరం: ఎం.వెంకటేశ్వరరావు మరియు ఇతరుల ఆస్తి. మొత్తం ఏరియా: 193.64 చ.గ.లు, 161.90 చదరపు మీటర్లకు సమానం. రెండు పోర్షన్ల నామ్మిడి ఏరియా: 219.47 చ.గ.లు, 183.49 చ.మీ.లకు సమానం.	రూ. 59,10,000/- (రూపాయలు యాభైతొమ్మిది లక్షల పదివేలు మాత్రమే)	రూ. 5,91,000/- (రూపాయలు ఐదులక్షల తొంబైఒకవేలు మాత్రమే)	రూ. 40,61,552/- (రూపాయలు నలభైలక్షల అరవైఒకవేల ఐదువందల యాభై రెండు మాత్రమే)

ఇ-వేలం తేదీ : 28-03-2025, ఉ.11-00 గం.ల నుంచి మ.01-00 గం.ల వరకు (5 నిమిషాల చొప్పన అపరిమిత పొడిగింపుతో), బిడ్ సమర్పణకు చివరి తేదీ : 27-03-2025, సా.4-00 గంటల లోపు
అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నియమ నిబంధనలకు కోసం దయచేసి https://www.jmfinancialarc.com/Home/Assetsforsale లో లేదా https://www.bankauctions.in లో కల్పించిన లింక్‌ను రిఫర్ చేయండి.
రుణగ్రహీత/హామీదారుడు/ తాకట్టుదారుకు SARFAESI చట్టం క్రింద చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకపు ప్రకటన
పైన పేర్కొన్న రుణగ్రహీత/హామీదారుడికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పైన సెక్షన్ 13(2)ప్రకారం బకాయి నొన్నమొత్తాన్ని వడ్డీతో పాటుగా వేలం తేదీ కంటే ముందుగా తిరిగిచెల్లించాలి, విఫలం చెందినట్లయితే ఆస్తి మొత్తం వేలం నిర్వహించబడును/విక్రయించబడును మరియు మిగతాబకాయి ఏదేనీనన్నచో రుణగ్రహీత/హామీదారుడి నుంచి బకాయియున్నమొత్తాన్ని వడ్డీ మరియు ఖర్చులతో పాటుగా రాబట్టబడును.
తేది : 23-02-2025 — సం/- (అధీకృత అధికారి)
ప్రదేశం : పశ్చిమ గోదావరి, ఆం.ప్ర — (అరణ్య- ట్రస్ట్)

'లూసిఫర్ 2'లో నిఖాత్‌ఖాన్‌హెగ్డే

మలయాళ స్టార్ మోహన్‌లాల్ కథా నాయకుడిగా పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'లూసిఫర్ 2' : ఎంపురాన్ (రాజు కన్నా గొప్పవాడు)'. ఈ మూవీలో బాలీవుడ్ కథా నాయకుడు అమీర్‌ఖాన్ సోదరి నిఖాత్‌ఖాన్ హెగ్డే ఓ కీలకపాత్రలో నటించనున్నారు. దక్షిణాది సినిమాల్లో ఆమె నటించటం ఇదే మొదటిసారి. ఈ మేరకు ఆమె తాజాగా ఒక వీడియోతో ఈ సినిమా గురించి పలు విషయాలు తెలిపారు. సుభద్రాబెన్ పాత్రలో ఆమె కనిపించనున్నారు. 2019లో వచ్చిన పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ 'లూసిఫర్' చిత్రానికి ప్రీక్వెల్‌గా పార్ట్2ను మేకర్లు తెరకెక్కించారు. మిషన్ మంగళ్ (2019) సినిమాతో నిఖాత్‌ఖాన్ హెగ్డే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. తన సోదరుడు అమీర్‌ఖాన్ నటించిన లగాన్ (2001) సినిమాకు ఆమె నిర్మాతగా వ్యవహరించారు. లూసిఫర్ 2 సినిమాను లైకా ప్రొడక్షన్స్ ఆశీర్వాద్ సినిమాస్ బ్యానర్లపై సుభాస్కరన్, ఆంటోని పెరుంబవూర్ నిర్మిస్తున్నారు. మార్చి 27న ఈ సినిమా విడుదల కానుంది.

'నారి' ఓ మంచి ప్రయత్నం : దిల్‌రాజు

'మహిళల గురించి ఒక మంచి కథతో 'నారి' సినిమాను రూపొందించినట్లు ట్రైలర్‌తో తెలుస్తుంది. ట్రైలర్ చాలా బాగుంది. కొత్త ప్రొడ్యూసర్, డైరెక్టర్ ఇలాంటి మంచి ప్రయత్నం చేయడం సంతోషకరం. ఆమని గారు మావిచిగురు, శుభలగ్నం లాంటి మూవీస్‌తో తెలుగు ప్రేక్షకులకు గుర్తిండిపోయారు. మా సంస్థలో ఎంసిఎ, శ్రీనివాస కళ్యాణం మూవీస్‌లో నటించారు. 'నారి' సినిమాను ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లాలని ఈ టీమ్‌కు సజెస్ట్ చేస్తున్నా. ఈ సినిమా గొప్ప విజయం సాధించాలని కోరుకుంటూ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్' అని నిర్మాత దిల్‌రాజు అన్నారు. ఆమని, వికాస్ వశిష్ఠ, మౌనికరెడ్డి, ప్రగతి, సునయన, కేదార్ శంకర్, ప్రమోదినీ తదితరులు కీలక పాత్రల్లో నటించిన సినిమా 'నారి'. 'మహిళల్ని గౌరవించాలి, ఆడపిల్లలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు సహకరించాలి' అనే కాన్సెప్ట్‌తో దర్శకుడు సూర్య వంటిపల్లి ఈ చిత్రాన్ని రూపొందించారు. నిర్మాతగా శశి వంటిపల్లి నిర్మించారు. మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి ఏడోతేదీన ఈ సినిమాను విడుదల చేయనున్నారు.

బిగ్ ఫైట్

- నేడు భారత్-పాకిస్తాన్ జట్ల మధ్య కీలకపోరు
- మ.2.30గం॥ల నుంచి

దుబాయ్: భారత్-పాకిస్తాన్ జట్ల మధ్య హై-వోల్టేజ్ క్రికెట్ మ్యాచ్‌కు సమయం ఆసన్నమైంది. 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో పాకిస్తాన్ చేతిలో ఓటమికి ఇన్నాళ్లకు బదులుకు తీర్చుకునేందుకు టీమిండియాకు సదవకాశం దక్కింది. ఆ ఏడాది జరిగిన ఫైనల్లో పాకిస్తాన్ జట్టు 338పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేయగా.. ఆ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో టీమిండియా 158పరుగులకే కుప్పకూలింది. దీంతో ఎనిమిదేళ్ల తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్తాన్‌పై సమిష్టిగా కదం తొక్కాల్సిన సమయం ఆసన్నమైంది. 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా తొలి మ్యాచ్‌లో టీమిండియా ఆరు వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌ను చిత్తుచేయగా... ఆతిథ్య పాకిస్తాన్ జట్టు తొలి లీగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో 60పరుగుల తేడాతో పరాజయం పాలైంది. దీంతో ఈ మ్యాచ్ గెలుపు భారత్‌కంటే పాకిస్తాన్‌కే కీలకంగా మారింది. ఒకవేళ పాకిస్తాన్ జట్టు భారత్ చేతిలో ఓటమిపాలైతే.. ఆ జట్టుకు సెమీస్ దారులు మూసుకుపోయినట్లే. మరోవైపు భారతజట్టు ఈ మ్యాచ్‌లో గెలిస్తే సెమీస్ బెర్త్ ఖాయం చేసుకోనుంది. పాకిస్తాన్ ఆతిథ్యమిచ్చే ఛాంపియన్స్ ట్రోఫీకి దౌత్యపరమైన ఉద్రిక్తతల కారణంగా భారత్ ఆడే మ్యాచ్‌లన్నీ దుబాయ్ వేదికగా జరగనున్నాయి. ఇక పాకిస్తాన్ జట్టు ఓపెనర్ ఫకర్ జమాన్ గాయం కారణంగా టోర్నీకి దూరమయ్యాడు. న్యూజిలాండ్‌తో మ్యాచ్ సందర్భంగా ఫకర్ చీలమండ గాయానికి గురయ్యాడు.

భారత్‌దే పై చేయి..

ఐసిసి టోర్నమెంట్లలో పాకిస్తాన్‌పై భారత్‌కు అద్భుతమైన ట్రాక్ రికార్డు ఉంది. ఇరుజట్లు ముఖాముఖి 21మ్యాచ్‌ల్లో తలపడగా.. 16మ్యాచ్‌ల్లో భారత్ విజయం సాధించగా, పాక్ కేవలం ఐదింట మాత్రమే గెలుపొందింది. అయితే ఛాంపియన్స్ ట్రోఫీతో పాటు ఓవరాల్‌గా వన్డే క్రికెట్‌లో అయితే భారత్‌పై పాక్ పై చేయి సాధించింది. ఈ మెగా టోర్నీలో ఇరుజట్లు ఇప్పటివరకు ఐదు సార్లు తలపడగా.. పాక్ 3, భారత్ 2 మ్యాచ్‌ల్లో గెలుపొందాయి. వన్డే ఫార్మాట్‌లో పాకిస్తాన్, ఇండియా ఇప్పటివరకు 153 సార్లు తలపడ్డాయి. ఇందులో పాకిస్తాన్ 73సార్లు భారత్‌ను ఓడించగా.. భారత్ 57 సార్లు విజయం సాధించింది. ఐదు మ్యాచ్‌లు ఫలితం లేకుండా ముగిశాయి.

జట్లు(అంచనా)...

భారత్: రోహిత్(కెప్టెన్), శుభ్‌మన్, కోహ్లి, శ్రేయాస్, కేఎల్ రాహుల్(వికెట్ కీపర్), అక్షర్, హార్దిక్, జడేజా, షమీ, అర్ష్‌దీప్, వరుణ్.

పాకిస్తాన్: రిజ్వాన్(కెప్టెన్, వికెట్ కీపర్), ఇమామ్ ఉల్ హక్, బాబర్, సౌద్ షకీల్, సల్మాన్ అఘా, తయ్యబ్ తాహిర్, ఖుష్దిల్ షా, షాహీన్ అఫ్రిది, నసీమ్ షా, రవూఫ్, అబ్రార్.

ఆసీస్ బ్యాటర్స్ అదుర్స్

- ఇంగ్లిస్ సెంచరీ, క్యారీ, షార్ట్ అర్ధసెంచరీలు
- ఇంగ్లండ్‌పై భారీ లక్ష్యాన్ని ఛేదించిన కంగారులు
- ఇంగ్లండ్ 351/8

లాహోర్: ఛాంపియన్స్ ట్రోఫీలో ఆస్ట్రేలియా జట్టు ఇంగ్లండ్ నిర్దేశించిన భారీ లక్ష్యాని ఛేదించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ 351 పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేయగా.. ఆ లక్ష్యాన్ని ఆస్ట్రేలియా జట్టు 47.3ఓవర్లలో కేవలం 5వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఇంగ్లిస్(120నాటౌట్)కి తోడు షార్ట్, క్యారీ అర్ధసెంచరీలతో రాణించారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్.. ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలోనే భారీస్కోర్‌ను నమోదు చేసింది. ఫిల్ సాల్ట్(10), జేమీ స్మిత్(15) త్వరగానే పెవిలియన్ చేరడంతో ఇంగ్లండ్ 43 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో రూట్‌తో కలిసి డకెట్ ఇన్నింగ్స్‌ను కుదుటపర్చాడు. ఈ జోడి మూడో వికెట్‌కు 158పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. 95 బంతుల్లో శతకం బాదిన డకెట్.. మరో 39 బంతుల్లో 150 పరుగుల మార్కు అందుకున్నాడు. ఓవరాల్‌గా బెన్ డకెట్ 143బంతుల్లో 17ఫోర్లు, 3సిక్సర్ల సాయంతో 165 పరుగులు చేసి లబూషేన్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. జో రూట్ (68; 78బంతుల్లో 4ఫోర్లు) అర్ధసెంచరీతో మెరిసాడు. ఆ తర్వాత జోస్ బట్లర్ (23), లివింగ్‌స్టన్ (14) పరుగులు చేయగా.. హ్యారీ బ్రూక్ (3) నిరాశపర్చాడు. దీంతో ఇంగ్లండ్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 351పరుగులు చేసింది. ఆస్ట్రేలియా బౌలర్లలో డ్వార్షిస్‌కు మూడు, ఆడమ్ జంపా, లబుషేన్‌కు రెండేసి, మ్యాక్స్‌వెల్ ఒక వికెట్ పడగొట్టారు.

భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆస్ట్రేలియా ఓపెనర్ హెడ్(6), కెప్టెన్ స్మిత్(5) నిరాశపరిచినా.. మరో ఓపెనర్ షార్ట్(63) అర్ధసెంచరీతో మెరిసాడు. లబూషేన్(45)కి తోడు ఇంగ్లిస్(120నాటౌట్; 86బంతుల్లో 8ఫోర్లు, 6సిక్సర్లు) ఇంగ్లండ్ బౌలర్లను చితకొట్టాడు. మరోవైపు క్యారీ(69; 63బంతుల్లో 8ఫోర్లు) కూడా మెరవడం చివర్లో మ్యాక్స్‌వెల్(32; 15బంతుల్లో 4ఫోర్లు, 2సిక్సర్లు) ధనా ధన్ ఇన్నింగ్స్‌తో చెలరేగారు. దీంతో ఆసీస్ జట్టు మరో 15బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది. ఇంగ్లండ్ బౌలర్లలో వుడ్, ఆర్చర్, కర్సె, రషీద్, లివింగ్‌స్టోన్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. దీంతో గ్రూప్-బిలో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లు ఒక్కో మ్యాచ్‌లో గెలిచి టాప్-2 స్థానాల్లో నిలువగా.. ఇంగ్లండ్, ఆఫ్ఘనిస్తాన్ ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఇంగ్లిస్‌కు దక్కింది.

హిప్.. హిప్.. హెన్రీ

- 23బంతుల్లో 62పరుగులు
- యుపి వారియర్స్ 177/9

బెంగళూరు: మహిళల ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్)లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై యుపి వారియర్స్ బ్యాటర్ ఛిన్నెల్లె హెన్రీ ధనా ధన్ ఇన్నింగ్స్‌తో చెలరేగింది. కేవలం 23బంతుల్లోనే 2ఫోర్లు, 8సిక్సర్లతో 62పరుగులు చేసి యుపి జట్టు భారీస్కోర్ చేయడంలో కీలకపాత్ర పోషించింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన యుపికి శుభారంభం దక్కలేదు. టాప్, మిడిలార్డర్ బ్యాటర్లంతా నిరాశపరిచారు. ఒకవైపు వికెట్లు పడుతున్నా.. హెన్రీ క్రీజ్‌లో పాతుకుపోయింది. ఓపెనర్ నవ్‌గైర్(17), బృందా(4), కెప్టెన్ దీప్తి శర్మ(13)కి తోడు సెహ్రావత్(11), హ్యారీస్(2), ఉమా ఛెత్రీ(3) తక్కువ పరుగులకే పెవిలియన్‌కు చేరారు. హెన్రీ అర్ధసెంచరీకి తోడు మెక్ గ్రాత్(24) మాత్రమే కాస్త ఫర్వాలేదనిపించారు. దీంతో యుపి వారియర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 177పరుగులు చేసింది. ఢిల్లీ బౌలర్ జొన్నాసెన్‌కు నాలుగు వికెట్లు దక్కాయి.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited, D.No. 4-338/3, Flat No. 123, Industrial Estate, Swaroop Nagar, Lalacheruvu, Rajamahendravaram-533106, A.P State Ph. 0883-2440128,and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No. 4-338/3, Flat No. 123, Industrial Estate, Swaroop Nagar, Lalacheruvu, Rajamahendravaram-533106, Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email: editorprajasakthi@gmail.com, RNI Regd .No. APTEL/2005/15054